సీపీఐ నేతలకు ముందస్తు నోటీసులు ఇచ్చిన పోలీసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : మార్చి 1వ తేదీన విద్యార్థి పోరాట సంఘాలు తలపెట్టిన ఛలో తాడేపల్లి కార్యక్రమానికి వెళ్లకుండా సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి మండల కార్యదర్శి ముసు నూర్ సుహాస్, తాడేపల్లి పట్టణ సహాయకార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్యకి గురువారం తాడేపల్లి పోలీసులు ముందస్తుగా నోటీసులు ఇచ్చారు. ఛలో తాడేపల్లికి అనుమతి లేదని పోలీసులు నోటీసులు అందచేశారు.

అగస్టీన్‌కు ముందస్తు నోటీసులు

విశాలాంధ్ర-పెదకాకాని :ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఇచ్చిన పిలుపు మేరకు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్‌కు ముందస్తు నోటీస్ ఇచ్చిన పోలీసులు సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకూడదని స్టేషన్‌కి రావాలని చెప్పారు.

వైసీపీ పాలనలో పెరిగిన అరాచకాలు

విశాలాంధ్ర-పొన్నూరు : వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచకం పెరిగిపోయిందని, వైసీపీ నాయకులు అవి నీతిలో కూరుకుపోయారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లిలో గురువారం టీడీపీ-జనసేన పొన్నూరు ఉమ్మడి అభ్యర్థిగా సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచకం పెరిగిపోయిందని, వైసీపీ నాయకులు అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. సీఎం జగన్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం చేస్తే ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎందుకు మారుస్తున్నారని నరేంద్ర ఎద్దేవాచేశారు. అభివృద్ధి సంక్షేమం పేరిట పెద్దఎత్తున దోపిడీ జరిగిందని ఆరోపించారు. పొన్నూరును దోచుకున్న ఎమ్మెల్యే కిలారి జిల్లా మొత్తం దోచుకునేందుకు గుంటూరుకి ఎంపీ అభ్యర్థిగా వెళ్ళాడని విమర్శించారు. టీడీపీ-జనసేన రాష్ట్రంలో ప్రభంజనాన్ని సృష్టించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, వైసీపీ భూస్థాపితం అవుతుందని ధూళిపాళ్ల పేర్కొన్నారు.

ఇళ్ల స్థలాల హక్కు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-తాడికొండ : మండల కేంద్రమైన తాడికొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఇళ్ల స్థలాల హక్కు పత్రం పట్టాలను ప్రత్తిపాడు శాసనసభ్యులు, తాడికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకతోటి సుచరిత పేదలకు పంపిణీ చేశారు. నవరత్నాల కార్యక్రమంలో తాడికొండ మండలంలో 1939 మందికి ఇళ్ల స్థలాల హక్కు పత్రాలను పంపిణీ చేశారు. పేదల ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. తాడికొండలో తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎంపీడీఓ పి.అనురాధ, ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మి, సర్పంచ్ తోకల సరోజిని పాల్గొన్నారు.

భద్రావతి సమేత శ్రీ భావనాఋషిస్వామి ఆలయంలో లోకేష్ పూజలు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురు వారం మంగళగిరినియోజకర్గంలోని పలు ఆలయాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళగిరి పట్టణం లోని శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషిస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వా హకులు లోకేష్‌కు స్వాగతంపలికారు. ఆలయ అర్చకులు లోకేష్‌కు తీర్థప్రసాదాలు అందించారు. అంతకముందు తాడేపల్లి పట్టణంలోని ఎడ్ల ఆంజనేయస్వామిని దర్శించుకుని లోకేష్ పూజలు చేశారు.

చిరువ్యాపారులకు ఇంటి పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో పేద వారి కోసం ఇంటి స్థలాల విప్లవం సృష్టించింది నాడు రాజన్న అయితే నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పద్దేశ్వరం గ్రామంలో 44 మంది నిరు పేదలకు ఇంటి పట్టాలను ఎమ్మెల్యే ఆర్కే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నిరుపేదలకు ఇంటి స్థలాల పంపిణీ విప్లవాన్ని సృష్టించింది నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయితే నేడు ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దానిని కొనసాగిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 35 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు. రాజధాని ప్రాంతంలో సుమారు 25 వేల మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా రాష్ట్రంలోని ప్రతిపక్షాలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ పద్దేశ్వరం గ్రామంలో 48 ఇంటి స్థలాలకు సంబంధించి 44 మందికి ఈ రోజున ఇంటి పట్టాలు అందజేయడం జరుగుతుందని, మిగిలిన నలుగురిని కూడా అర్హతే ప్రామాణికంగా గుర్తించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, మున్నంగి వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాడ్ బెండింగ్, సెంట్రింగ్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్ర ప్రభుత్వం జీవోనెం.1214 రద్దు చేయా లని, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల చట్టం 1996కు అనుగు ణంగా తెచ్చిన సంక్షేమ బోర్డ్ పథకాలను అమలు చేయాలని కోరుతూ అన్నాబత్తుని పురవేదిక వద్ద గురువారం రాడ్ బెండింగ్, సెంట్రింగ్ కార్మికుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ 1996లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం సరికాదని, దాని కోసం వసూలైన 2వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం తన అవసరా లకు మళ్లించడం అన్యాయమని విమర్శించారు. సీఐటీయూసీ జిల్లా నాయకులు కొల్లిపర బాబూప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలలో సైన్స్ ఉపాధ్యాయుల పాత్ర కీలకం



విశాలాంధ్ర-గుంటూరు : జాతీయ సైన్స్ దినోత్సవం 2023-24 సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో తాడేపల్లి మండలం నులకపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని బి.యామిని ప్రథమ స్థానం పొందిన సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు షాహిద్ అలీ, 8వ తరగతి విద్యార్థిని బి.యామినిను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండీ ఖాసిం అభినందించారు. ఉపాధ్యాయులందరూ సమిష్టి కృషితో విద్యార్థులను ముందుకు నడిపించడం ఎంతో హర్షనీయమని అన్నారు. ముఖ్యంగా సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై వారిలోని జిజ్ఞాసను, ఆసక్తిని, సామర్థ్యాలను వెలికితీయాలని తద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలు రూపొందించడంలో సైన్స్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే ఈ విజయాలు సాధ్యమన్నారు. అనంతరం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు షాహిద్ అలిని దుశ్శాలువాతో సన్మానించారు.

విద్యుత్ శాఖలోని ఖాళీలు భర్తీ చేయాలి

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలోని ఏపీ జెన్‌కో, ఏపీ ట్రాన్స్‌కో, డిస్కం విభాగాల్లోని దాదాపు రెండు వేల పైచిలుకు ఖాళీలు ఉన్నాయని, అధికారంలోకి రాగానే వాటన్నింటినీ కూడా భర్తీ చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు కావస్తున్నా విద్యుత్ శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) ఉద్యోగాలు భర్తీ చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. గురువారం తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఉద్యోగాలు ఏపీ జెన్‌కోలో 400, ఏపీ ట్రాన్స్‌కోలో 430, డిస్కంలో ఏపీఎస్‌పీడీసీఎల్‌లో 160, ఏపీఈపీడీసీఎల్‌లో 140, ఏపీసీపీడీసీఎల్‌లో 100, ఏపీ జెన్‌కో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్(జేపీఏ) ఉద్యోగాలు దాదాపుగా డాక్టర్ ఎంవీఆర్ ఆర్‌టీపీపీ 248, డాక్టర్ ఎన్‌టీటీఎస్‌సీఎస్ 711, సీలేరు కాంప్లెక్స్ 228, తుంగభద్ర డ్యాం 228, మాంచండ్ 86, శ్రీశైలం 40 ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం పట్టభద్రులుగా వేలాది మంది కళాశా లల నుంచి బయటకు వస్తున్నారని, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. విద్యుత్ శాఖ లోని ఉద్యోగాలు భర్తీ చేసి గతఐదు సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జమలయ్య, కొల్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌కు రైతు సంఘం వినతి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన పసుపు రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం సాయంత్రం తాడేపల్లి బైపాస్ రోడ్డులోని ఏపీస్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య, శుభం కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డిలు వినతిపత్రం అందజేశారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ధర ప్రకారం లెక్కించి ప్రభుత్వ నిధుల నుంచి లేక సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి తక్షణమే ఇప్పించాలని అన్నారు. జనవరి 19 నాటి మార్కెట్ ధర ప్రకారం పూర్తిస్థాయి ఇన్సూరెన్సు ఇప్పించాలన్నారు. పంట నిల్వలు దెబ్బతినకుండా నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండునట్లు కోల్డ్ స్టోరేజిలలో పంట నిల్వ చేసుకున్న రైతులకు, పలు ఉత్పత్తులను నిల్వచేసుకున్న వారికి చట్టబద్ధమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. శుభం కోల్డ్‌స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల బృందం సత్వరమే నివేదిక ఇచ్చి త్వరితగతిన ఇన్సూరెన్స్ వచ్చునట్లు ఉన్నతాధికారులను ఆదేశించాలని కోరారు. కోల్డ్ స్టోరేజీలలో నిల్వచేసుకునే ఆయా పంటల రైతులకు ఎప్పటికప్పుడు పూర్తిస్థాయి భీమా కల్పించునట్లు భీమా సంస్థలను, కోల్డ్ స్టోరేజి యాజమాన్యాలను, బ్యాంకులను, మార్కెటింగ్ శాఖను, రెవిన్యూ అధికారులను రైతు ప్రతినిధులను కలిపి చట్టబద్ధ కమిటీలను ఏర్పాటు చేయించి నిల్వల క్వాలిటీ, రక్షణ ఉండునట్లు చేయాలని అన్నారు. రైతులు ఆళ్ల వెంకటప్ప రెడ్డి, లంకిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రాథమిక పరీక్షకు మరో మూడు నెలలు సమయమివ్వాలి

– సజ్జలకు ఏఐవైఎఫ్ నాయకుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టేం దుకు ఏపీపీఎస్సీ సాంకేతిక విద్య అభ్యసించిన వారికి అనుకూలంగా ఉందని గతంలో అభ్య ర్థులు రాజకీయ పార్టీలు ఆరోపించాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగా సురేష్ అన్నారు. గురువారం సాయంత్రం తాడేపల్లి బైపాస్ రోడ్డులోని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వి.గంగా సురేష్ మాట్లాడుతూ యూపీఎస్సీ స్థాయిలో కఠినంగా ఉందని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సాధించలేకపోతున్నారని అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షా విధానంలో మార్పులు తీసుకురావాలని కోరారు. గ్రూప్-1 పరీక్షా విధానం, సిలబస్‌లో మార్పులు తెస్తున్నట్లు ఏపీపీఎస్సీ ప్రకటించిందని, అందుకు అనుగుణంగా అభ్యర్థుల నుంచి మేధావి వర్గాల నుంచి అభిప్రాయాలు స్వీకరించిందని, దానికి అనుగుణంగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షా విధానం మారుస్తున్నామని ప్రకటించారని అన్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్‌లో రెండు పేపర్ల స్థానంలో ఒక పేపర్, మెయిన్‌లో రెండు, లాంగ్వేజెస్ పేపర్ల స్థానంలో ఒక పేపర్, ఐదు రాతపరీక్ష పేపర్ల స్థానంలో 4 పేపర్లు అందులో రెండు పేపర్లు రాత(డిస్క్రిప్షన్) పరీక్ష, రెండు పేపర్లు బహుళ సమాధాన ప్రశ్నలు(ఆబ్జెక్టివ్) లాగా ఉంటుందని ఏపీపీఎస్సీ చైర్మన్ సభ్యులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రకటించారని అన్నారు. అందుకు గ్రామీణ ప్రాంత విద్యార్థులుగా సంతోషించారని అన్నారు. ఏపీపీఎస్సీ ప్రకటించిన ప్రకారం పరీక్షా విధానం సిలబస్ ప్రకారం కోచింగ్ సెంటర్లు విద్యార్థులకు కోచింగ్ కూడా ప్రారంభించారని, అయితే తీరా నోటిఫికేషన్ వచ్చే ఒకరోజు ముందు చావు కబురు చల్లగా చెప్పినట్లు పాత సిలబస్ పాత పరీక్షా విధానం ప్రకారమే ఉంటుందని ప్రకటించి నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. దీంతో వేలాదిమంది అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి, ఆందోళనకు గురి అయ్యారని కనీసం నాలుగు నెలల సమయం కూడా ఇవ్వలేదని కొత్త సిలబస్ ప్రకారం సన్నద్ధం అయ్యారని, కానీ పాత పద్ధతిలోనే పరీక్ష నిర్వహిస్తామని అనడంతో అభ్యర్థులు అయోమయ పరిస్థితికి గురయ్యారన్నారు. సిలబస్ పూర్తిగా ఒకసారి చదవటానికి కనీసం ఆరు నెలలు పడుతుందని ఏపీపీఎస్సీ క్రమబద్ధంగా నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు వస్తుందా? రాదా? అన్న అపనమ్మకంతో అభ్యర్థులు ఉన్నారని అన్నారు. కోచింగ్ సెంటర్లలో అన్ని పనులు వదులుకొని సన్నద్ధం అయ్యే ఆర్థిక స్తోమతలేని పేద మధ్యతరగతి విద్యార్థులే ఎక్కువగా ఉన్నారని, యూపీఎస్సీ ప్రతి సంవత్సరం క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు జారీ చేస్తుందని, అదే పద్ధతిలో పరీక్షలు నిర్వహిస్తోందని అలాంటి పరిస్థితి ఏపీపీఎస్సీ చేయలేదని అన్నారు. విద్యార్థులకు ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రాథమిక పరీక్షకు సన్నద్ధం కావడానికి మరో మూడు నెలలు సమయం ఇవ్వాలని కోరారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల ఆధారంగా కొందరు కాంట్రాక్టర్లు వాటి పనులు పూర్తి చేస్తున్నా ఇంజనీరింగ్ విభాగంలో బిల్లులను అప్‌లోడ్ చేసే ఉద్యోగులు కరువయ్యారని, శ్రీనివాస కాంట్రాక్ట్ వర్క్స్‌కు చెందిన సుమారు 40 బిల్లులు ఇప్పటికి పెండింగ్‌లో ఉన్నాయని వైసీపీ 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి పరిస్థితి నెలకొందని, అందువల్లే పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని, వెంటనే ఆ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న ఈ అంశాన్ని పరిశీలించి మరోసారి ఫిర్యాదులు రాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించారు. సమావేశానికి ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభంలో నూతన బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ శేషన్నను సభ్యులకు పరిచ యం చేశారు. అందరికి అందుబాటులో ఉంటానని, అందరి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని కమీషనర్ తెలిపారు. 33వ వార్డు కౌన్సిలర్ మొఘల్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ తన వార్డులోని షేక్ షమీమ్‌కు ఇళ్ళ స్థలం మంజూరు అయినా ఇంత వరకు ఎక్కడ వచ్చిందో సచివాలయ ఉద్యోగులు చూపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికంగా జరిగిన పొరపాటు వల్ల కొంతమందికి ఇలా జరిగిందని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశామని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని కమీషనర్ తెలిపారు. కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో అనేక లోపాలున్నాయని, ప్రజలకు సకాలంలో నీటిని ఎందుకు అందించలేకపోతున్నామని ప్రశ్నించారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించారు. వెంటనే అత్యవసర సమావేశాన్ని నిర్వహించి దానిలోని అయిదు అంశాలు ఆమోదించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, ఎంఈ కె.నాగమల్లేశ్వరానిరవు, అనూష, పలువురు కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, వివిధ భాగాల అధికారులు పాల్గొన్నారు.

అంబటి మురళికి శుభాకాంక్షలు : మాదిరెడ్డి, పోలే ముత్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలు ముఖ్యంగా కంటి అద్దాలను సైతం ఉచితంగా ఇవ్వటమే కాకుండా యాంజియోగ్రామ్ లాంటి గుండె పరీక్షలు సైతం చేయించి సంధానకర్తగా నిలచి ప్రభుత్వం చేత వందల మందికి గుండె ఆపరేషన్లు చేయించారు. అంబటి మురళీకృష్ణ. ఈయన సేవలను ప్రభుత్వం గుర్తించి పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా అంబటి మురళీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. మామిళ్ళపల్లిలో ప్రతిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి డాక్టర్ పోలేముత్యం, పర్యావరణ విద్యావేత్త డి. తిరుపతిరెడ్డి అంబటి మురళీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సిద్ధం సభ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : గుంటూరు రూరల్ మండలం ఏటుకూరు బైపాస్ రోడ్‌లో గల ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన మార్చి 10వ తేదీన బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల గ్రామంలో జరుగు సిద్ధం సభకు సంబంధించిన సిద్ధం పోస్టర్‌ను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డును పటిష్ట పరచండి

– పుప్పాల సత్యనారాయణ, వెలుగూరి రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర-గుంటూరు : ఇతర రాష్ట్రాల మాదిరి మన రాష్ట్రంలోనూ కార్మిక సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు జరపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహిం చారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాకు ముఖ్యఅతిథిలుగా పుప్పాల సత్యనారాయణ, వెలుగూరి రాధాకృష్ణమూర్తి హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పవర్ ఫైనాన్స్ పేరుతో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను దారిమళ్ళించి నవరత్నాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. పనిప్రదేశాలలో కార్మికులు ప్రమాదంలో మరణించిన, శాశ్వత అంగవైకల్యం కలిగిన, కార్మికుడి భార్య లేక కుమార్తెల కాన్పులకు ఇచ్చే పారితోషకాలు, కార్మికుల పిల్లల చదువులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను నిలిపివేసి వారికి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. సుమారు 40 వేల క్లైమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల సంక్షేమం కోసం సభ్యత్వ రూపంలో, యజమాని నుంచి సెస్ రూపంలో వసూలు చేసిన కోట్ల రూపాయాల నిధులను కార్మికవర్గ సంక్షేమానికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని, లేనిపక్షంలో ఏ పార్టీ అయితే సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని వారి మేనిఫెస్టోలో పొందుపరుస్తారో ఆ పార్టీకే ఓట్లు వేసి గెలిపించి సంక్షేమ బోర్డును నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు నుంచి దారిమళ్ళించిన నిధులను వెంటనే జమ చేయాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.5 వేలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేటి రామారావు, కాయల రామారావు, కప్పల శివ, ప్రవీణ్, బొట్టు శ్రీనివాసరావు, చేతరాజుపల్లి వీర్రాజు, జిల్లా కమిటీ మెంబర్ సురేష్, కుమారి, విజయలక్ష్మి, లింగారావు, మోజెష్ బాబు, కొల్లిపర రామారావు, బాబురావు, రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఓటూ మిస్ కానివ్వద్దు : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరుకార్పొరేషన్: 'రాబోయే ఎన్నికల్లో ఏ ఒక్క ఓటును మిస్ కానివ్వద్దు, ఒక్క ఓటు కూడా ప్రత్యర్థికి పడకుండా కాపాడుకుందాం..' అని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని అన్నారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్‌తో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేతల పరిచయ కార్యక్రమాన్ని ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఏర్పాటు చేసారు. ఈ నియోజక వర్గానికి నాయకులు ఎంత మంది మారినా, పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కార్యకర్తలకు, నాయకులకు, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్రకి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి ఎన్నో అరాచకాలను చూసి తట్టుకోలేకే తాను రాజకీయాల్లోకి వచ్చానని, రాష్ట్రంలో అనుకోనిది ఏదైనా జరిగితే, ఈ రాష్ట్రాన్ని మరెవ్వరూ కాపాడలేరని సూచించారు.

పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తాను – కోవెలమూడి రవీంద్ర

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు కుల సమీకరణలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు తనకు టికెట్ ఇవ్వటం లేదని చెప్పారని, అధినేత నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని కోవెలమూడి రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేసారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ మానవత్వం, సేవ విలువ తెలిసిన పెమ్మసాని లాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం చాలా అరుదుగా చూస్తుంటామని అన్నారు. మరో 48 రోజులు ఎన్నికలకు సమయం ఉందని, టీడీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు దోహదపడాలని కోరారు. తాడికొండ నియోజకవర్గ టీడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, నగర టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ, మద్దిరాల మ్యాని పాల్గొన్నారు.

జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన నూరమ్మ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బీఆర్ స్టేడియం అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి శాప్, జీఎంసీ ఇంజినీ రింగ్ అధికారులు సమన్వయంతో నిర్దేశిత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం బీఆర్ స్టేడియంలో జరుగు తున్న అభివృద్ధి పనులను తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, పలువురు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ కీర్తి చేకూరి, సమన్వయకర్త నూరి ఫాతిమా తొలుత స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్, గ్యాలరీ మరమత్తులు, డ్రైన్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై శాప్ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం తరువాత నగరంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తయితే తూర్పు నియోజకవర్గంలోని ప్రజలకు అత్యుత్తమ వసతులతో కూడిన స్టేడియం అందుబాటులోకి వచ్చినట్లేనని అన్నారు. మార్చి 15 నాటికి గ్రౌండ్ పనులు, 25 నాటికి గ్యాలరీ పనులు పూర్తయ్యేలా పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో శాప్ ఈఈ సిద్దయ్య, జీఎంసీ ఈఈ కోటేశ్వరరావు, డీఎస్‌డీఓ వెంకటేశ్వరరావు, డిఈఈ శ్రీధర్, ఏఈ సునీల్ కుమార్, రాంబాబు, స్థానిక కార్పొరేటర్ మీరావలి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు వడ్డెర్లు దూరం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యతలో భాగంగా చట్టసభలలో మా హక్కుల కొరకు పోరాడేందుకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా అవకాశం కల్పించాలని, ప్రాధాన్యత ఇవ్వని రాజకీయ పార్టీలకు వడ్డెర్లు దూరంగా ఉంటారని రాష్ట్ర వడ్డెర సంఘ సమావేశం తీర్మానించింది. వడ్డెర రాజకీయ భవిష్యత్ కార్యాచరణకై గురువారం స్థానిక అరండల్ పేటలోని ఓ హోటల్ నందు వడ్డెర సంఘం నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం బత్తుల వెంకటేష్ ఆధ్వర్యంలో చల్లా పుల్లారావు అధ్యక్షతన జరిగింది. వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ళ మురళి, వడ్డెర సంఘం నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ బత్తుల వెంకటేష్, మల్లెల జయరామ్, బి.వేణుగోపాల్, పల్లపు జయచంద్ర మోహన్, దేవళ్ళ వెంకట్, మల్లికార్జునరావు తదితరులు మాట్లాడుతూ సుమారుగా 35 లక్షలు ఓటర్లుగా ఉన్న వడ్డెరలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. వడ్డెరలకు అవకాశం ఉన్న గుంటూరు పశ్చిమ, గురజాల, పుట్టపర్తి, కావలి అసెంబ్లీ సీట్లను, నరసరావుపేట, హిందూపూర్ ఎంపీ సీట్లను వడ్డెరలకే కేటాయించాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ అయితే వడ్డెరలకు గుర్తించి 2024 సార్వత్రిక ఎన్నకలలో ఎంపీ, అసెంబ్లీ సీట్లను కేటాయిస్తుందో వారికి రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు తెలుపుతామని అన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P.No: 139/2018

బిట్వీన్:

షేక్ మహబూబ్ సుభాని ...పిటీషనరు

ఎదిరి

పుల్లగూర మోహనరావు మరియు 3ఇతరులు ... రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు: షేక్ కాలేషా, తండ్రి.బుడే సాహెబ్, నివాస డోర్‌నెం:26-39-124/7, 4వ లైన్ A.T.అగ్రహారం, గుంటూరు(Owner of vehicle at the time of accident)

పై నెంబరు MVOPలో రెండవ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు పేపర్ ద్వారా నోటును ఇవ్వవలసిందిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున పై నెంబరు ఓ.పి.లో మీకు నోటీసు నిమిత్తము ది:20-03- 2024 కి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు ఆరోజున అనగా 20-03-2024 తేదీన ఉదయం 10:30ని.లకు పై కోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడుననిఇందుమూలంగా తెలియజేయడమైనది.

యడ్లపల్లి ప్రసాదు, పిటిషనర్‌తరపు న్యాయవాది, గుంటూరు

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

నేడు మిర్చియార్డ్‌లో 'ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంప్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు మిర్చి యార్డ్ నందు మార్చి 1వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 'ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంప్' జరగనున్నట్లు నేషనల్ లివర్, గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, గుంటూరు జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ వై. షేక్, ఆయుర్వేద ఫిజీషియన్ డాక్టర్ చక్రధర్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎత్తురోడ్డు సెంటర్‌లో ఉన్న నేషనల్ లివర్, గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణం నందు మీడియా సమావేశం నిర్వహించారు. డాక్టర్ వై. షేక్, డాక్టర్ చక్రధర్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఆయుష్ కమిషనర్ లిగ్గింశెట్టి రాజేంద్రకుమార్, ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత మెడికల్ క్యాంప్‌ను ప్రారంబిస్తారని అన్నారు. సుమారు 500 మంది పేషంట్లకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అనంతరం మందులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, మహమ్మద్ ముస్తఫా, కిలారి రోశయ్య, గుంటూరు తూర్పు సమన్వయకర్త నూరి ఫాతిమా, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ లాల్‌పురం రాము తదితరులు పాల్గొంటారని వారు వెల్లడించారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రతిష్ట

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కొండవీడుకు కొత్త వెలుగు తీసుకు రాగలిగామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. యడ్లపాడు మండలం కొండవీడు కొండపై గురువారం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురాతన దేవాదాయ, అటవీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కొండవీడులో ఎంతో ప్రతిష్టాత్మకంగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. తన చేతుల మీదుగా ఆలయ ప్రారంభోత్సవం జరగడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆలయ నిర్మాణానికి మొత్తం ఏకంగా రూ.76 లక్షల వరకు ఖర్చు చేశామని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయించుకుని కొండవీడును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకోగలిగామని చెప్పారు. చిల్డ్రన్స్ పార్కు, పార్కింగ్ ఏరియా, ఓపెన్ ఎయిర్ థియేటర్, చెరువుల అభివృద్ధి, ఘాట్ రోడ్ల నిర్మాణం, వ్యూ పాయింట్లు, చరిత్ర ఉట్టిపడేలా ప్రవేశ ద్వారం, విద్యుద్దీకరణ, ఆలయాల నిర్మాణం కొండవీడులో చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొలమంటి సుబ్బారావు, జాకీర్, మండల ఉపాధ్యక్షుడు బాపనపల్లి శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ చింతారావు, పుల్లగూర భరత్, నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, మద్దూరి కోటిరెడ్డి, పఠాన్ తల్హాఖాన్ పాల్గొన్నారు.

పాత గుంటూరును అభివృద్ధిలో నెంబర్-1గా చేస్తా

– ఏపీ ఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి షేక్.అల్తాఫ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నవీన అందాలతో సుందరీకరణ చేసి పాత గుంటూరును అభివృద్ధి పథంలో నిలుపుతానని గుంటూరు తూర్పు నియోజక వర్గం ఏపీ ఆర్ఎస్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి)ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్తాఫ్ అన్నారు. గురువారం ఉదయం పాత గుంటూరు పరిధిలోని తమ్మారెడ్డి నగర్, వినోభా నగర్, జాకీర్ హుస్సేన్ నగర్, నందివెలుగు రోడ్డు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షేక్ అల్తాఫ్ మాట్లాడుతూ ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చిన పాత గుంటూరు మాత్రం అభివృద్ధిలో వెనుకంజలోనే ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. తమ అమూల్యమైన ఓటును ఏపీ ఆర్ఎస్‌కి వేసి విజయం చేకూరిస్తే రానున్న కాలంలో పాత గుంటూరును గుంటూరులోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఇంటింటికి తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఏపీ ఆర్ఎస్ పార్టీ నాయకులు రవి చంద్ర, శ్రీనివాసరావు, నర్సిరెడ్డి, శంకర్, చిష్టిభాష పాల్గొన్నారు.

విజేతలంటూ ఉండని రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఒక కొలిక్కి వస్తుందని ఎదురు చూస్తున్న ప్రపంచ ప్రజలకు నిరాశ మిగులుతుందని, అసలు ఇది విజేతలంటూ ఉండని ఎడతెరిపి లేని యుద్ధంగా మిగిలిపోయేలా ఉందని ప్రముఖ విశ్లేషకులు ఇ.చంద్రయ్య పేర్కొన్నారు. 'రష్యా-ఉక్రెయిన్ యుద్ధం' అనే అంశంపై చర్చా కార్యక్రమం గురువారం జరిగింది. చంద్రయ్య మాట్లాడుతూ రెండేళ్ళ యుద్ధ ంలో రెండు లక్షల మంది మరణించారని, పదిహేను లక్షల మంది శరణార్థు లుగా తరలిపోయినట్లు ఆవేదన వ్యక్తంచేశారు. డబ్బున్న దేశాలకు నొప్పి తెలియటం లేదు కానీ ఆహార ధరలు పెరిగి ఆర్థిక వ్యవస్థలకు దెబ్బ తగిలి వర్ధమాన దేశాలు ఇబ్బందులు పడుతున్నాయని దుయ్యబట్టారు. ప్రపంచ వాణి జ్యం దెబ్బతిన్నదని, ఇంధన ధరలు పెరగటంతో ఆహార కొరత ఏర్పడనట్లు తెలిపారు. మరో విశ్లేషకులు అవధానుల హరి మాట్లాడుతూ మరో నాలుగైదు కీలక నగరాలు స్వాధీనం చేసుకునే దిశగా రష్యా ఇప్పుడు వ్యూహాలు రచిస్తోంద న్నారు. అమెరికా దాని మిత్రదేశాలు ఉక్రెయిన్‌ను ఆర్థికంగానూ.. ఆయుధ పరంగానూ నిలబెట్టటానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, కె.సాంబయ్య, కోటేశ్వరరావు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన తెనాలి టౌన్, డోర్ నం.2-21-11/2, నందులపేట, రెవెన్యూ వార్డ్ నం.20, గాంధీ నగర్, తెనాలి-522201రు కాపురస్తుడు లేటు ఘడుకాజీ సంత్ గారి కుమారుడు దినేష్ కుమార్ సంత్ యొక్క సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు యొక్క ఆస్తికి చెందిన గుంటూరు జిల్లా, తెనాలి మండలం, తెనాలి జిల్లా రిజిస్ట్రారు ఇలాక, తెనాలి టౌన్, గాంధీ నగర్, వినాయకుని గుడి వీధి, తెనాలి మున్సిపల్ సర్వే దాఖలా 10వ వార్డు,6వ బ్లాకు,టి.యస్.నం.504/1,2ర్లు, డోరు.నెం. 2-21-11/3(పార్ట్),After Sub Division NTS No.736, 737కు సంబంధించిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నం. 170/2021, dated:12-01-2021 S.R.O, Tenali, మరియు వాటి ఒరిజినల్ లింకు డాకుమెంట్లు అనగా దఖలు దస్తావేజు నం.2686/2020 తేదీ.18-06-2020, S.R.O, Tenali, రిజిస్టరు తేదీ 27-08-2020, ఒరిజినల్ దస్తావేజు నం.2687/2020 తేదీ 17-06-2020, S.R.O, Tenali, రిజిస్టరు తేదీ 27-08-2020, ఒరిజినల్ దస్తావేజు నం.472/2019 తేదీ 30-01-2019, S.R.O, Tenali మరియొక ఒరిజినల్ దఖలు దస్తావేజు నం.4179/2001 తేదీ 06-10-2001, S.R.O, Tenali, ఒరిజినల్ దఖలు దస్తావేజు నం.4180/2001 తేదీ 06-10-2001, S.R.O, Tenali నంబర్లు గల డాక్యుమెంట్లు గల కవరును తీసుకొని 27-01-2024 జిరాక్సు కాపీలను తీయించు నిమిత్తము స్వర్ణభారతి నగర్ నుండి నుండి R.T.O Office వద్ద గల జిరాక్సు షాపు నందు జిరాక్సు కాపీలను తీసుకొనుటకు తన ద్విచక్ర వాహనముపై వెళ్ళుచుండగా సదరు ద్విచక్ర వాహనము నుండి పై నంబరు గల దస్తావేజు మరియు మరికొన్ని దస్తావేజులు మరికొన్ని పేపర్లు కవరు మార్గ మధ్యములో జారీ పడిపోయినది. సదరు దస్తావేజులు పోయిన విషయము చుట్టుప్రక్కల ఎంత విచారించిననూ వాటి ఆచూకీ దొరకలేదు. కావున పై నంబరు గల దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల నాకు గాని నాక్లయింటు అయిన దినేష్ కుమార్ సంత్ సెల్ నెం.9110710273రు కు గాని అందజేసిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును అట్లుగాక సదరు దస్తావేజును వుపయోగించి ఏవిధమైన అన్యాక్రాంత ములు చెసినయెడల మా క్లయింటు తీసుకొనే సకల చర్యలకు తత్సంభితవారు భాద్యులు అగుదురు.

చుండూరు సత్యసాయి బాబు,
నాగసూరి హేమ మల్లిఖార్జున రావు,
న్యాయవాదులు, గుంటూరు. సెల్: 9392356995

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: రానున్న సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించుటలో నోడల అధికారులు వారికి కేటాయించిన విధులను ఎన్నికల నియమావళిని అనుసరించి నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. కలెక్టర్ కర్యాలయములోని డా.బి.ఆర్. స్పందన హాలులో నోడల్ అధికారులు, జిల్లా అధికారులతో ఎన్నికల నిర్వహణపై కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు మొత్తం 16 మంది నోడల అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి పై అందరు అవగాహనా కలిగి ఉండాలని, నియమావళి దగ్గర ఉంచుకోవా లని సూచించారు. ఎన్నికల విధులలో వచ్చే మైక్రో అబ్సర్లకు అవస రమైన వసతి, ప్రయాణ సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. 1926 పోలి ంగ్ బూతులలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నోడల్ అధికారు లకు కేటాయించిన విధులను కూలకుషంగా వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారి కే.వినాయకం, జిల్లాధికారులు పాల్గొన్నారు.

ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో రూ.1.67 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, సర్పంచ్ గొంది నాసరయ్య, యేచూరి సాయి శంకర్, తోటకూర నాగేశ్వరరావు, కేశంశెట్టి అంజయ్య, జాస్తి రామూర్తి, చల్లా శ్రీనివాసరావు, గంగారపు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

35 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణంలోని 7వ వార్డు, 11వ వార్డులకి సంబందించి టీడీపీకి చెందిన దాదాపు 35 కుటుంబాలు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై చల్లగుండ్ల సంతోష రావు, చల్లగుండ్ల స్వామి(మార్కెట్ యార్డ్ డైరెక్టర్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి రావడం జరిగింది. వారికి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : విద్యార్థుల చదువు నిమిత్తం ట్రస్టుతరుపున సేవలు అందించం అభినందనీయమని ఆరాధ్యుల రామకృష్ణ తెలిపారు. గురువారం పట్టణంలో పేపర్ బాయ్‌గా అనేక సంవత్సరాల నుంచి సేవలంది స్తున్న చిన్నం వెంకట్రావు కుమారుడు సాయి ధర్మ గణేష్ చదువు నిమిత్తం పటాన్ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయాన్ని రూ.10వేలు పఠాన్ యూసఫ్ అందించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక కారణాలతో చదువులకు ఆటంకం కలగకుండా అనేకమంది ట్రస్టుతరుపున యూసఫ్ సహాయ సహకారాలను అందజేస్తున్నారని వివరించారు. ఆర్థిక సాయం అందుకున్న వారు భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులుగా ఎదిగి మరి కొంత మందికి సహాయాన్ని అందించాలని యూసఫ్ ఆకాంక్షించారు. గట్టా రమేష్ పాల్గొన్నారు.

మార్చి 3న పల్స్ పోలియో విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : పోలియో చుక్కలు వేయించి చిన్నారులను పోలియో బారీ నుండి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పోలియో మహమ్మారి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మార్చి3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కొర్రపాటి కవిత చౌదరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియో గోడప్రతులను గురువారం ఎంపీడీవో కుర్రపాటి కవిత చౌదరి, వైద్యాధికారి రావిపూడి రమ్య సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్ఎల్ హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలకు వైద్యాధికారి రాధాకృష్ణణ్ పల్స్ పోలియోపై అవగా హన కల్పించారు. డాక్టర్ రాధాకృష్ణణ్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన మండల వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాన్ని అందరూ సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 27 బూత్ లు, ఒక మొబైల్ వాహనం ద్వారా 2431 మంది 0-5 ఏళ్ల లోపు చిన్నారులకు చుక్కల మందు పంపిణీ చేపట్టాల్సి ఉందన్నారు. అన్ని శాఖలుసహాయ సహకారాలు అందించాలన్నారు. సీహెచ్ఓ వెంకటయ్య, హెల్త్ సూపర్వైజర్ ఏడుకొండలు, అంగన్వాడి సూపర్వైజర్ కుప్పం శ్రీలత, ఉమాదేవి, ఆరోగ్య, అంగన్వాడీ, పాల్గొన్నారు.

జీవి ఆంజనేయులు నూతన గృహన్ని (ఆఫీస్) ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక జీవి ఆంజనేయులు ఇంటి పక్కన కొత్తగా ఏర్పాటు చేసిన నూతన గృహన్ని (ఆఫీస్) ప్రారంభించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనే యులు, వారి సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి. కార్యక్రమంలో వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, టీడీపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నేషనల్ సైన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక తిమ్మాయి పాలెం రోడ్డులోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ షేక్ దస్తగిరి సతీమణి కౌన్సిలర్ షేక్ షకీల మరియు సిమ్స్ 24 హాస్పిటల్ వైద్యులు ఎల్ ఎన్ రావు, హర్ష హై స్కూల్ డైరెక్టర్ పి శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు మానవ మనుగడకు సైన్స్ యొక్క అవసరం ఎంతో ఉందని సైన్స్ అంటే చీకటిలో ఉన్న మానవుడిని వెలుతురు లోకి తేవడమేనని అన్నారు. ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలతో పాటు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. చంద్రయాన్, గ్రీన్ హౌస్, నీటి శుద్ధి నమూనా, హెల్తి ఫుడ్స్, ట్రాఫిక్ సిగ్నల్స్, పురాతన నాణ్యాల ప్రదర్శన అంశాలను ప్రదర్శించారు. విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ బిబిన్ జోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర శిరిడి సాయి నాథ మొదటి వార్షికోత్సవం అంగరంగ వైభవంగా గురువారం వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సుదురుపాటి హనుమంతరావు శర్మ, రామకృష్ణ శర్మ, హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో భక్తులచే హోమాలు, పంచామృత, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ సంస్కృతి కార్యక్రమాలు పది వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారి కృప పాత్రులయ్యారు.

భవన నిర్మాణ కార్మికులకు జీవో ప్రకారం సంక్షేమ పథకాలు అందజేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం సంక్షేమ పథకాలను అందచేయాలని జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు కాసా సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు గురువారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. కార్మికసంఘం నాయకులు సాంబయ్య మాట్లాడుతూ దేశంలో అనేక రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం భవన నిర్మాణ కార్మికులకు అమలు చేయాల్సిన పథకాలను నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలని 1214 జీవో తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకమార్లు పోరాటం చేసినప్పటికీ ప్రభుత్వ స్పందించలేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద మరణానికి రూ.6 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు వివాహ, ప్రసవ కానుకలు వృత్తి పరమైన పని ముట్లు తదితర సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని ఇటువంటి పథకాలన్నీ తమిళనాడు, కర్ణాటక, కేరళతో సహా అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో భవనిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ.2 వేల కోట్ల సంక్షేమ పథకాలను నిలిపి వేసిందన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ నవరత్నాల పథకాలు ప్రతి ఒక్క రికి ఇస్తూ రెక్కాడితే కానీ డొక్కాడని భవన నిర్మాణ కార్మి కులకు ప్రత్యేకంగా పథకాలు అవసరం లేదని ప్రభుత్వ పెద్దలు మాట్లాడడం తగదన్నారు. రాష్ట్రంలో కార్మికుల్లో సింహభాగంగా ఉన్న 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు అమలవుతున్న సంక్షేమ పథకాలు నిలిపి వేయడం విడ్డూరంగా ఉందని, రానున్న ఎన్నికల్లో 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు కూడా వైసీపీ తమరు వద్దనుకునే ధోరణిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. జేసీశ్యాం ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పల పాటి రంగయ్య, వైదన వెంకట్, జిల్లా నాయకులు దాసరి వరహాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సారి మస్తాన్, జమ్ముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

2న దాచేపల్లిలో 'రా... కదలి రా...' సభ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ల వారీగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 'రా... కదలిరా...'' పర్యటన మార్చి 2వ తేదీన దాచేపల్లిలో జరగనున్నట్లు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు దియ్యా రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని గురజాల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగబోతున్న రా కదలిరా భారీ బహిరంగ సభకు వేలాదిమంది తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

దిగజారుడు రాజకీయాలతో అక్రమ కేసులు పెడుతున్న జగన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఓటమి భయం నిలువెల్లా కమ్మేసిన ముఖ్యమంత్రి జగన్ రోజురోజుకీ మరింత దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. రాజకీయ క్షేత్రంలో నేరుగా ఎదుర్కోలేక తనకు అలవాటైన తప్పుడు కేసులతో ప్రత్యర్థులపై వేధింపులకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కంపెనీలో డైరెక్టర్‌గా గానీ, కనీసం షేర్ హోల్డర్ కూడా లేని తమ అబ్బాయిపై కక్షతో జీఎస్టీ ఎగవేతల ఉల్లంఘనల కేసులు పెట్టడమే అందుకు తార్కాణమని నిప్పులు చెరిగారు. కంపెనీలో లేని, కంపెనీలతో సంబంధం లేని వ్యక్తికి జీఎస్టీ ఎగవేతలకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. గతంలోనూ ఇలానే బురదజల్లాలని చూశారని, ఇప్పుడు మరోసారి అదే పన్నాగం పన్నినట్లు కనిపిస్తోందని మండిపడ్డారు. తమకు సంబంధం లేని కంపెనీ పేరుతో దుష్ప్రచారానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీఎస్‌డీ ఆర్ఐ ద్వారా తప్పుడు కేసులు బనాయించారని, వాటికి భయపడేది లేదన్నారు. స్టేట్‌మెంట్ కోసం అని పిలిచి అదుపులోకి తీసుకున్నారని, వెంటనే అధికారపక్షం అనుకూల మీడియా ద్వారా తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని మండిపడ్డారు. ప్రత్తిపాటి కుటుంబానికి ఉన్న విశ్వసనీయతను దెబ్బతీయడానికే ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారన్నారు. అయితే అక్రమ కేసులకు భయపడేది లేదని చట్టపరంగానే దీటుగా ఎదుర్కొంటామని స్పష్టంచేశారు. సీఎం జగన్ ఎన్ని సీఎం జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా తమకు బురద అంటించలేరని, అధికార పక్షం, వారికి తొత్తులుగా మారిన అధికారగణం మరోసారి న్యాయస్థానాల్లో నవ్వుల పాలు కాక తప్పదన్నారు. చిలకూరిపేట నియోజకవర్గం నుంచి సీటు ఖరారు చేసిన రోజు సాయంత్రమే ఏపీఎస్‌డీఆర్ఐ కేసు నమోదు చేసిందని తెలిపారు.

వైసీపీకి నూజెండ్ల మండల జెడ్పీటీసీ రాజీనామా

విశాలాంధ్ర-వినుకొండ : నూజెండ్ల మండలం వైసీపీ జెడ్పీటీసీ జడ్డ సుబ్బులు వైసీపీ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు నిర్ణయించుకొని గురువారం పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులుని జెడ్పీటీసీ జడ్డ సుబ్బులు, రామయ్య దంపతులు సాదరంగా కలిశారు. జీవి ఆంజనే యులు లీలావతి దంపతులు జెడ్పీటీసీ దంపతులను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. త్వరలో టీడీపీలో చేరుతామని వారి నిర్ణయాన్ని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేకపాలన పట్ల, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహరిస్తున్న అహంకార, దౌర్జన్య పూరిత తీరుకు వ్యతిరేకంగా వైసీపీ పార్టీకి రాజీనామా చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, నేటి యువతకు న్యాయం జరగాలన్న, సామాన్య ప్రజలు ధైర్యంగా జీవించాలన్న, చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలిపారు.

నేటికి వరికపూడిశెల పనులు ప్రారంభం కాని దుస్థితి

విశాలాంధ్ర-దుర్గి : నేటి వరకు వరికపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభం కానీ పరిస్థితి దాపురించిందని వరికపూడిశెల జల సాధన సమితి నాయకులు అన్నారు. దుర్గిలో గురువారం వరికపుడిశెల జల సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. గత 70 సంవత్సరాలుగా అన్ని పార్టీల వారు అధికారం చేశారు. కానీ నేటికీ పనులు ప్రారంభం కానీ పరిస్థితి అని అన్నారు. మాచర్ల, వినుకొండ, గురజాల, యర్రగొండ పాలెం నాలుగు నియోజకవర్గాల రాజకీయ పార్టీల ఇన్‌చార్జ్‌లకు తాము ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ అధికారం లోకి వచ్చినా వారు ప్రవేశపెట్టే మొట్టమొదటి అసెంబ్లీ బడ్జెట్‌లో ఎట్టి పరిస్థితుల లోనూ వరికపుడిశెల రూ.3,500 కోట్లు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, అలా లేనిపక్షంలో తమ ఎమ్మెల్యే, ఎంపీ పదవికి రాజీనామా చేస్తామని బాండ్ పేపర్‌పై సంతకం చేసి వరికపుడిశెల జల సాధన సమితికి ఇవ్వాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాలా శివయ్య, చిట్టిప్రోలు అమరేశ్వర రావు, అమ్మోరయ్య, వి.కోట నాయక్, కె.ప్రసాద్, పలనాటి శ్రీను, బత్తుల వీరయ్య, పులిమల రూబెన్, షేక్ మస్తాన్ వలి, ఆర్.హనుమంతు నాయక్, కొప్పుల జాసయ్య, వరికల్లు నాసరయ్య, రామ్ జీ నాయక్, అడ్వకేట్ మూర్తి, పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించడం కూడా నేరమే



విశాలాంధ్ర-నూజెండ్ల: బాల్యవివాహాలు చేయడంతో పాటు ప్రోత్సహించడం కూడా నెరమేనని అలాంటివారు శిక్షార్హులవుతారని ఎంపీపీ జయ రామిరెడ్డి అన్నారు. స్థానిక మండ పరిషత్ కార్యాలయంలో సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ప్రతి పాఠశాలలో పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. చిన్న పిల్లలకు వివాహాలు జరిగితే జరిగే నష్టాలను వివరించారు. బాల్యవివాహ నిషేధ చట్టం ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు వచ్చేవరకు వివాహం చేయకూడదన్నారు. అలా చేసిన వారు శిక్షార్హులవుతారని పిల్లల్ని వారి ఇష్టానుసారం చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరభద్రచారి, సూపర్వైజర్లు విన్యాసమ్మ, నాగరాజు కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక ఎబిఎం కాంపౌండ్ గుంటూరు జిల్లా డి.ఎల్.డి. ఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు నివాసం నందు యువ నాయకుడు లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన సామాగ్రిని పంపిణీ చేసిన రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్, గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగినేని రాఘవరావు మాస్టర్, పుచ్చసుతల యూనిట్ ఇంచార్జ్ మరిడి సురేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జానీ, టీడీపీ సీనియర్ నాయకులు గుత్త గోవిందయ్య, కంభంపాడు తెలుగు యువత అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీధర్, భాను, పవన్, కళ్యాణ్, పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే సంబరాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్థానిక పట్టణంలోని ఐదులాంతర్ల సెంటర్‌లో ప్రజ్ఞ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు సైన్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 45 మంది విద్యార్థినీలు పాల్గొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని ప్రిన్సిపల్ వేపూరి వెంకట నాగ రాజకుమారి ప్రశంసించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైఎస్ ఆశయాలను నెరవేర్చే నాయకుడు జగన్ మాత్రమే

విశాలాంధ్ర-అమరావతి: పేదల బతుకులు మారాలన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ఆశయాలను నెరవేర్చే నాయకుడు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే నని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. అమరావతి మండలంలోని కర్లపూడిలో ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే సంబూరు శంకరరావు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను గురువారం ఆవిష్కరించారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ చేసిన సుపరిపాలనకు డాక్టర్ వైఎస్ఆర్ ఆశయాలు, ఆలోచనలే కారణమన్నారు. మరోసారి రాజన్న రాజ్యం వస్తేనే పేదలు సుభిక్షంగా ఉంటారన్నారు. జగనన్న ఆశీర్వాదంతో నర్సరావు పేట ఎంపీ అభ్యర్థిగా తాను వచ్చానన్నారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆయనతో కలిసి తాను కూడా మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ఆశీస్సులతో ఐదేళ్లలో పెదకూరపాడు నియోజకవర్గం ప్రగతిలో పరుగులు తీసిందన్నారు.వైసీపీ మండల అధ్యక్షులు భవిరిశెట్టి హనుమంతరావు, జెడ్పీటీసీ నాయకులు షేక్ అజ్మీర్, వైసీపీ నాయకులు ఈద సాంబిరెడ్డి, పాల్గొన్నారు.

కుప్పం ద్రావిడ యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ పదవికి రాజీనామా

విశాలాంధ్ర-వినుకొండ : కుప్పం ద్రావిడ యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ పదవికి రాజీనామా చేసిన న్యాయవాది ముత్తినేని కోటేశ్వరరావు వినుకొండ నియోజకవర్గం, పెదకంచర్ల గ్రామానికి చెందిన న్యాయవాది ముత్తినేని కోటేశ్వరరావు గతంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఏపీ ట్రిడ్కో స్టాండింగ్ కౌన్సిల్‌గా, జిల్లాపరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు కౌన్సిల్‌గా,కూడా విధులు నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం 2023లో కుప్పం ద్రావిడ్ యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన న్యాయవాది ముత్తినేని కోటేశ్వరరావు వ్యక్తిగత కారణాల దృష్ట్యా తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. తన రాజీనామా పత్రం గౌరవ అడ్వకేట్ జనరల్ కు అందజేయడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన నా తోటి సహసర న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలా షులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటినుండి ఎప్పటిలాగే అందరికీ అందుబాటులో ఉండి హైకోర్టులో విధులు నిర్వహిస్తూ ఉంటానని తెలిపారు.

2న దాచేపల్లిలో రా కదలిరా సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ జనసేన బహిరంగ సభతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం రాత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తాడేపల్లిగూడెం బహిరంగ సభతో తాడేపల్లి ప్యాలెస్ గజగజ లాడిపోతున్నదన్నారు. వైసీపీ అభ్యర్థులందరికీ ఓటమి భయం పట్టుకున్నదని. వైసీపీ అభ్యర్థులు లేక సామాన్యులను పెట్టుకుంటున్నారని జీవి ఎద్దేవా చేశారు. నరసరావుపేట ఎంపీ వైసీపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ అని పెట్టి బలిచేశారని ముఖ్యమంత్రికి బీసీల మీద ఎటువంటి ప్రేమ లేదన్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ పై తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేయటం దారుణం అన్నారు. మార్చి 2వ తేదీన పల్నాడు జిల్లా దాచేపల్లిలో రా కదలిరా టీడీపీ అధినేత చంద్రబాబు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోజు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మక్కేన మల్లికార్జునరావు, జంగా కృష్ణమూర్తి. పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, టీడీపీలో భారీ ఎత్తున చేరనున్నారని జీవి తెలిపారు. ఈ సమావేశంలో లగడపాటి వెంకటరావు, మానికొండ శివప్రసాద్, ఎం మురళి, తదితరులు పాల్గొన్నారు.

గుంటుపాలెం పోలింగ్ కేంద్రాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : గుంటుపాలెం గ్రామం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికలు నిర్వహిస్తున్న 141వ పోలింగ్ కేంద్రాన్ని వసతులు సరిగా లేవని స్థానిక ఎన్నికల అధికారులచే అదికార పార్టీ నాయకులు తప్పుడు సమాచారం చెప్పించి గ్రామ సచివాలయంలోకి మార్చడం ఎంతవరకు సమంజసం కాదని 141 వ పోలింగ్ కేంద్రాన్ని కొనసాగించాలి మండలంలోని గుంటుపాలెం గ్రామస్తులు తమ ఆవేదను వ్యకత పరిచారు. తహసీల్దారు కలిసేందుకు గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన గుంటుపాలెం గ్రామస్తులు తహసీల్దార్ లేకపోవడంతో ఈవిషయాన్ని డిప్యూటీ తహసీల్దార్ కి తీసుకుని వెళ్ళగా ఆయన తనకు ఎన్నికల ప్రక్రియకు ఎటువంటి సంబంధం లేదన్నారు. సీనియర్ అసిస్టెంట్ తనకు ఈవిషయంపై అవగాహన లేదనంతో గ్రామస్తులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. గుంటుపాలెం తెలుగు యువత అన్నపరపు సరేంద్ర మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాన్ని పునఃపరిశీలన చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేస్తే స్థానిక ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే సచివాలయ ఉద్యోగులతో పోలింగ్ కేంద్రం పోటోలు తెప్పించుకొని అందులో విద్యుత్ సౌకర్యం లేదని తప్పుడు నివేదిక నిచ్చారని తెలిపారు.అధికారపార్టీకి కొమ్ముకాసి నాయకుల మెప్పు పొందేందుకు అధికారులు ఇలా అక్రమాలకు పాల్పడుతున్నారని, సచివాలయం ప్రక్కనే 1000 ఎకరాలకు సాగునీరు అందించే ఎన్నెస్పీ కెనాల్ ఉన్నా కనీసం నివేదికలో ఆవిషయం రాయలేదన్నారు. లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలను అందించే సచివాలయాలలో ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసి వారిచే అక్రమంగా ఓట్లు వేయించుకోవాలన్న దురుద్దేశంతో అధికారపార్టీ నాయకులు ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని, దీనిపై ఎన్నికల సంఘం అధికారులను కలసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు దగ్గుబాటి కృష్ణ, మద్దినేని పెద వెంకటేశ్వర్లు, మద్దినేని హనుమంతరావు, మద్దినేని చిన్న అంజయ్య, కంచర్ల వెంకటేశ్వరరావు, దగ్గుబాటి బాపయ్య, అన్నపరపు వెంకటేశ్వరరావు ఉన్నారు.

ప్రత్తిపాటి కుమారుడి అరెస్టుపై భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అరెస్టుపై స్థానిక టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. రాజకీయ కక్షతోనే అక్రమకేసులు పెట్టి అరెస్టులతో వేధిస్తున్నారని చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందో ళనలు చేపట్టారు. చిలకలూరిపేటలో జాతీయ రహదారిపై పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. సీఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కంపెనీ వ్యవహారాల్లో ఎలాంటి సంబంధం లేకపోయినా అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. నోటీసులు ఇవ్వకుండా శరత్‌ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని తెలిపారు. శరత్ కడిగిన ముత్యంలా బయటకొస్తారని పేర్కొన్నారు.

ఎన్.వి.ఆర్. ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సైన్స్ కాంపిటీషన్

విశాలాంధ్ర- తెనాలి : ఈ నెల 3వ తేదీన ఎన్.వి.ఆర్. ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సైన్స్ కాంపిటీషన్ జరగనున్నట్లు కళా శాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ గురువారం తెలిపారు. 5 నుండి 10వ తరగతి విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను, నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు దోహద పడుతుందని సుధాకర్ పేర్కొన్నారు. కళాశాల సీఇఓ నన్నపనేని భాస్కర్, సెక్రటరీ, కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, ప్రిన్సిపల్ డా.ఎన్.లక్ష్మీనారాయణ, వైస్‌ప్రిన్సిపల్ వి.బి.ఎన్.అజయ్‌లు సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు.

టీడీపీ ఇన్‌చార్జ్ బ్రహ్మనందరెడ్డికి బ్రహ్మరథం

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలో గురువారం మాచర్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మనందరెడ్డికి టీడీపీ, జనసేనపార్టీల శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు మేకల రామారావు చిన్న కుమారుడు సురేందర్ కూతురు శ్రీలక్ష్మి జన్మదిన వేడుకలకు ఆయన గురువారం దుర్గికి విచ్చేశారు. తొలుత పార్టీ శ్రేణులు ధర్మవరం ఆర్చి వద్ద నుంచి బయలుదేరిన బైక్ ర్యాలీ దుర్గి చెక్‌పోస్ట్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా ముటు కూరు రోడ్డు వరకు ఆయనతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలు బ్రహ్మారెడ్డికి బంతిపూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో యాగంటి మల్లిఖార్జునరావు, కుర్రి శివారెడ్డి, మేకల రామయ్య, శ్రీహరి, యేచూరి సీతారామయ్య, అల్లాభక్షు, సింగు నాగేశ్వరరావు, నారయ్య, పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 10 కుటుంబాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి రూరల్ మండలం భీమవరం గ్రామం నుంచి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో 10 కుటుంబాలు అధికార వైసీపీ నుంచి మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరినీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బొజ్జకాంతారావు, బందారు నాగరాజు, చిలుకా చంటి, జొన్నలగడ్డ గురవయ్య, వెలిశాల వెంకట్రావు, బోల్లమాల ప్రభుదాస్, పల్లె మార్క్ రాజ్, బందారు ఏలియా, జంగాల శ్రీనివాస్, చేవూరి జయరావు, మురికిపూడి కమలాకర్, చంద్రపాటి ఇశ్రాయేలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రెంటచింతలలో దొంగల హల్చల్

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతలలో గురువారం తెల్లవారు జామున ఇరువురు దొంగలు హడావిడి చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం చోరీల వివరాలిలా ఉన్నాయి. బ్రహ్మయ్యబావి కూడలిలో సుమారు తెల్లవారు జామున 2.30 గంటల సమయంలో 15 నిమిషాలు ద్విచక్ర వాహనంపై ఆగి పరిసరాలను గమనించారు. యేచూరి రామారావు స్టీలు షాపు, ఎదురుగా ఉన్న మెడికల్ షాపు తాళాలు వెంట తెచ్చుకున్నా గడ్డపారతో పగలకొట్టారు. మెడికల్ పాపులో నగదు దొరకలేదు. స్టీల్‌షాప్‌లో రైస్‌కుక్కర్ అపహరించారు. శివాలయం, పంచముఖాంజనేయ స్వామివార్ల ఆలయాల హుండీ తాళాలను గడ్డపారతో విరగకొట్టారు. హుండీలలో ఉన్న నగదు చోరీ చేశారు. రేగులమాన్యం కాలనీలో గత ఆదివారం ఓ మేకను అపహరించారు. గురువారం తెల్లవారు జామున కూడా అపహరణకు యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. ఎస్సై నారాయణరెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరా దృశ్యాలు పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. గత నెలలో ఉట్ల స్తంబాల కూడలిలో ఉన్న కిరాణా దుకాణం షట్టర్ను గడ్డపారతో పగలకొట్టారు. నగదు చోరీ చేశారు.

ఘనంగా గీతాంజలి కల్చరల్ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక గీతాంజలి స్కూల్, మెయిన్ క్యాంపస్ నందు గురువారం పాఠశాల 23వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన కల్చరల్ ఫెస్ట్ విశేషంగా అలరించినది. వినుకొండ మాజీ శాసనసభ్యులు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు అందించారు. విద్యార్థులు మంచి విద్యతో రాణించి భవిష్యత్‌లో మంచి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, నాయకు లుగా ఎదిగి మాతృ భూమి ఋణం తీర్చుకోవాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ళ క్రిష్ణవేణి, కారాస్పాండంట్ వై యల్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని కొండవీడు గిరిదుర్గంపై పురాతన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవము దేవాదాయశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మంత్రి విడ దల రజిని ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహించారు. శిలాఫలకాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆలయ పునః ప్రతిష్ట సందర్భంగా ధ్వజస్తంభ ఏర్పాటు, గరుడ అల్వార్ లక్ష్మీనరసింహ స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. గత మూడు రోజులనుండి పలు ప్రత్యేక పూజా కార్యక్ర మాలు శాస్త్రోక్తంగా, భక్త జన రంజకంగా చేపట్టారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ మహే శ్వరరెడ్డి, పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్ రామచంద్ర రావు, పురావస్తు శాఖ ఏడి కే నరసింహ నాయుడు, ఎస్ వెంకట్రావు, ఏఈ శ్రీనివాసరావు, దేవాదా యశాఖ డీఈఓ తుమ్మ సత్యనారాయణ, నరస రావుపేట ఇన్స్పెక్టర్ కె మంజుష, సూపరింటెండెంట్ జి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2న టీడీపీకి లోకి శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-గుంటూరు : పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో మార్చి 2వ తేదీన జరగబోయే 'రా... కదలి రా' సభలో టీడీపీలో చేరుతున్నట్లు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యకర్తలు, నాయకులు, అభిమా నులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమాన్ని, పల్నాడు అభివృద్ధికి కట్టు బడి మరలా నరసరావుపేట ఎంపీగా పోటీ చేయబోతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ, అభివృద్ధిని సాధించుటకే తన ప్రతి అడుగు, ఆలోచన ఉంటుందని అన్నారు. రానున్న కాలంలో ఇంకొన్ని అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకోవాలని, వాటికి కట్టుబడి సదా తోడుగా ఉంటానని మరలా ఆశీర్వదించాలని ఆయన పల్నాడు ప్రజానీకాన్ని కోరారు.

ఆరోగ్యాలు బాగుపడాలంటే మన ఆహారాన్ని మార్చుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కొర్రలు, అండు కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు లాంటి సిరిధాన్యాలు ప్రకృతి ప్రసాదించిన అమృతాహారమని, ఇవి ఔషధ గుణాలు కలిగిన తృణ ధాన్యాలని సిరి ధాన్యాల ప్రచారకులు, స్వతంత్ర శాస్త్రవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఖాదర్ వలి పేర్కొన్నారు. ఇవి రోజూ ఆహారంగా తీసుకుంటే ఎలాంటి అనారోగ్యం దరిచేరదని, అనారోగ్య సమస్యలు ఉన్నా అవి తగ్గిపోతాయని అన్నారు. గురువారం స్థానిక అరండల్‌పేటలోని వైన్ డీలర్స్ అసోసియేషన్ మండపంలో డాక్టర్ ఖాదర్ వలితో ముఖాముఖి కార్యక్రమం సంస్థ సీనియర్ సభ్యులు వీవీ రావ్ అధ్యక్షతన జరిగింది. ఖాదర్ వలి మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల నుంచి మన సంస్కృతి, సాంప్రదాయాలు, కట్టుబాట్లపై జరిగిన, జరుగుతున్న దాడి ఫలితమే మన ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయినట్లు తెలిపారు. మన ఆరోగ్యాలు బాగుపడాలంటే మన ఆహారాన్ని మార్చుకోవాలని, మన పూర్వపు అలవాట్లను సిరిధాన్యాల వాడకాన్ని పునరుద్ధరించుకునే వరకు ఈ షుగర్, బీపీ, క్యాన్సర్, హార్ట్ ఎటాక్‌లను పారద్రోలలేమన్నారు. ఆరోగ్యానికి చిరునామా సిరిధాన్యాలని, రోజూ అవి ఉపయోగ స్తూ డాక్టర్లకు, రోగాలకు దూరంగా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రైతు నేస్తం అధినేత యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కొండా శివరామిరెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.